మనం
కడప | అన్నమయ్య

## రాజరాజేశ్వరి దేవిగా ఒంటిమిట్ట వాసవి మాత



4 లో







# యల్లటూరు బ్రదర్స్ నిరంతర శ్రమకు తగ్గ గుర్తింపు

### వెల్లువెత్తిన అభినందనలు.. ఘనంగా సత్కరించిన కూటమి శ్రేణులు!

మనం ప్రతినిధి రాజంపేట అక్టోబర్ 12 రాజంపేటలో జనసేన పార్టీని క్షేత్రస్థాయి నుంచి తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమించిన యల్లటూరు సోదరుల నిబద్ధతకు సముచిత గౌరవం దక్కింది. స్వచ్ఛంద పదవీ విరమణ చేసి ప్రజాక్షేత్రంలోకి వచ్చిన సీనియర్ అధికారి యల్లటూరు శ్రీనివాసరాజుకు రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్తగా, ప్రజాబలం కలిగిన మాజీ జడ్పీటీసీ యల్లటూరు శివరామరాజుకు అసెంబ్లీ సమన్వయకర్తగా పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక బాధ్యతలు అప్పగించారు. పదవులు ఉన్నా లేకున్నా నిత్యం ప్రజల కష్టనష్టాల్లో పాలుపంచుకుంటూ, జనసేన ఆవిర్భావం నుంచి సిద్ధాంతాలను ప్రతి గడపకూ చేరవేసిన వీరి నిస్వార్థ సేవలను గుర్తించిన అధినేత ఈ నిర్ణయం తీసుకోవడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కీలక బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా



రాజంపేటలో యల్లటూరు బ్రదర్స్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. జనసేన శ్రేణులతో పాటు మిత్రపక్షాలైన తెలుగుదేశం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు వారిని శాలువాలు, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఎన్నికలప్పుడే కాకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తాగునీరు, రహదారులు, వీధిదీపాల వంటి మౌలిక వసతుల సాధనకు పాటుపడిన యల్లటూరు సోదరుల సేవాదృక్పథం ఆదర్శనీయమని కూటమి నేతలు కొనియాడారు. పరిపాలనా దక్షత కలిగిన శ్రీనివాసరాజు మార్గదర్శకత్వం, యువతలో విశేష ఆదరణ ఉన్న శివరామరాజు పోరాట పటిమ కూటమి ఐక్యతకు, విజయానికి కొండంత బలాన్ని చేకూరుస్తాయని ప్రశంసించారు. ఈ ఘన సన్మానం, అభినందనలపై యల్లటూరు సోదరులు స్పందిస్తూ.. తమ శ్రమను గుర్తించి ఇంతటి గురుతర బాధ్యతలను అప్పగించిన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారికి, వెన్నెముకగా నిలిచిన జనసైనికులు, వీర మహిళలు, కూటమి శ్రేణులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, టీడీపీ-బీజేపీ మిత్రపక్షాలతో పక్కా సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్‌తో రాజంపేట పార్లమెంట్, అసెంబ్లీ పరిధిలోని ప్రతి పంచాయతీ, వార్డులోనూ విజయదుందుభి మోగించి కూటమి జెండాను రెపరెపలాడించడమే లక్ష్యంగా శ్రమిస్తామని స్పష్టం చేశారు.

# రాజంపేట మున్సిపల్ పీఠం రేసులో 'తుపాకుల' దంపతులు

### ప్రజాభిమానమే బలం.. సేవా గుణమే ప్రాణం!

### కష్టకాలంలోనూ వీడని పసుపు జెండా.. ప్రజల గొంతుకై సాగిన రాజీలేని పోరాటం

### బీసీ మహిళా రిజర్వేషన్‌తో తుపాకుల లక్ష్మీ తులసికి పట్టం కట్టాలంటున్న ప్రజాక్షేత్రం

మనం ప్రతినిధి రాజంపేట అక్టోబర్ 12:
"?రాజంపేట మున్సిపల్ చైర్మన్ పదవిని రాష్ట్ర ప్రభుత్వం బీసీ మహిళకు కేటాయించడంతో స్థానిక రాజకీయాల్లో తుపాకుల కుటుంబం పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అధికారం ఉన్నా లేకున్నా నిత్యం ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ ఆపద్బాంధవులుగా పేరుగాంచిన తుపాకుల అశోక్ కుమార్, లక్ష్మీ తులసి దంపతులకు స్థానికంగా బలమైన ప్రజాదరణ ఉంది. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ ఒత్తిళ్లు, ప్రలోభాలు ఎదురైనా వెరవకుండా రికార్డు మెజారిటీతో కౌన్సిలర్‌గా గెలుపొందిన అశోక్ కుమార్, టీడీపీ ఫ్లోర్ లీడర్‌గా కౌన్సిల్‌లో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేశారు. పార్టీ గడ్డుకాలంలో ఉన్నప్పటి నుంచీ పసుపు జెండాను వీడకుండా సిద్ధాంతాలకు కట్టుబడి నిలిచిన



వారి అంకితభావం, చిత్తశుద్ధి కేడర్‌లో తిరుగులేని నమ్మకాన్ని నింపాయి.
బీసీ మహిళా రిజర్వేషన్‌తో లభించిన ఈ అవకాశాన్ని ప్రజాసేవకే అంకితం చేస్తానని టీడీపీ సీనియర్ నాయకురాలు తుపాకుల లక్ష్మీ తులసి స్పష్టం చేశారు. అధిష్ఠానం తనపై విశ్వాసముంచి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగిస్తే, రాజంపేట పట్టణాన్ని మౌలిక వసతులు, స్వచ్ఛతతో కూడిన ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని ఆమె భరోసా ఇచ్చారు. ప్రజాభిమానం, పోరాట పటిమ, నిరూపితమైన పార్టీ విధేయత కలిగిన తుపాకుల లక్ష్మీ తులసికే చైర్‌పర్సన్ పీఠం దక్కాలని స్థానిక ప్రజలు, టీడీపీ శ్రేణులు ముక్తకంఠంతో కోరుతుండటంతో ఆమె ఈ రేసులో అందరికంటే ముందువరుసలో నిలుస్తున్నారు."

# ప్రజా ఫిర్యాదులపై బాధ్యతాయుతంగా స్పందించాలి




జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, అక్టోబర్ 12 మనం న్యూస్ : ప్రజా ఫిర్యాదులను బాధ్యతాయుతంగా పరిష్కరించి, మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభా భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ డా. నిధీమీనా తోకలిసి ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని, అధికారులు అలసత్వం వీడి ప్రతి అర్జీపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్‌ల సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా పనితీరు మెరుగ్గా ఉన్నప్పటికీ, అర్జీల పరిష్కారంలో జాప్యం జరగకుండా అన్ని శాఖల అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించి, అర్జీదారులతో మాట్లాడి వాస్తవ పరిస్థితులను తెలుసు కోవాలని, సమస్యకు అనుగుణంగా సరైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. పొంతనలేని నివేదికలు సమర్పించరాదని హెచ్చరించారు. తహసీల్దార్లు, శాఖాధిపతులు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి, సమాచార లోపాలు లేకుండా చూడాలని సూచించారు. పరిష్కరించిన అర్జీలపై ప్రజల సంతృప్తి స్థాయిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని, అందువల్ల ప్రతి ఫిర్యాదును నాణ్యతతో పరిష్కరించి అర్జీదారులకు న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి చేపట్టాల్సిన కార్యక్రమాలను ముందుగానే గుర్తించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, డిప్యూటీ కలెక్టర్ లు రంగస్వామి, వెంకటపతి, శివరామిరెడ్డి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ జి. రాజ్యలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# బాలాజీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి



రాజంపేట అక్టోబర్ 12(మనం న్యూస్) : పట్టణంలోని మార్కెట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బాలాజీ ఆహ్వానం మేరకు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభమైన షాపింగ్ మాల్ నిర్వాహకులకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధిస్తూ, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.





# ఎల్లటూరు విజయ పరంపర కొనసాగుతుంది

## రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట్ నర్సయ్య

రాజంపేట అక్టోబర్ 12(మనంన్యూస్):రాజపేట జనసేన పార్టీ పార్లమెంట్ కోఆర్డినేటర్గా ఎల్లాటూరు శ్రీనివాసరాజు విజయ పరంపర కొనసాగడం తధ్యమని రాజంపేట నియోజవర్గం సీనియర్ నాయకుడు మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య అన్నారు. రాజంపేట ఎల్లట్టూరు భవన్ జరిగిన ఎల్లట్టూరు బ్రదర్స్ అభినందన సభలో ఆయన ప్రసంగించారు. శ్రీనివాసరాజును పార్లమెంట్ కోఆర్డినేటర్గా, శ్రీనివాసరాజు తమ్ముడు ఎల్లటూరు శివరామరాజు అసెంబ్లీ కోఆర్డినేటర్గా నియ మించినందుకు జనసేన అధినేత పవన్కళ్యాణ్కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రతి నెల లక్షలాది రూపాయలు జీతం వచ్చే ఉన్నత ఉద్యోగాన్ని వదులుకొని, జనసేన పార్టీలో చేరిన మిత్రులు శ్రీనివాసరాజుకు ఆయన అభినందనలు తెలిపారు. సిద్ధవటం మండలంలోని కడపాయపల్లి గ్రామానికి సిమెంటు రోడ్డు వేసి కొండల కింద గ్రామాల ప్రజలకు రోడ్డు వేసిన ఘనత శ్రీనివాసరాజు అని ప్రశంసించారు. జనసేన రాజు నిస్వార్థంగా చేస్తున్న ఈ సేవల వలన ఆ పార్టీకి ఎన్నెలేని పేరు ప్రతిష్టలు రావడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన విజయపరంపర కొనసాగుతుందని జనసేన పార్టీలో ఆయన స్థానం సుస్థిరంగా మారిందని ఇది ఆయన చేసిన సేవలు సాధ్యమైందని వెంకట నరసయ్య ప్రశంసించారు. పదవులు పొందిన వెల్లటూరు శ్రీనివాసరాజును ఆయన సోదరుడు శివరామరాజును శాలువా కప్పి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళ ఈశ్వరయ్య రాజంపేట పార్లమెంట్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య ఉన్నం కిరణ్ స్వామి, పామూరు సుబ్రహ్మణ్యం, డాక్టర్ శివకుమార్, రఘునాథరెడ్డి సయ్యద్ చాంద్ భాషా కడితం రామ్మోహన్ నాయుడు ఆడిటర్ పుత్తా శివానంద రాయల్, మఠం రాజు వెంకటేష్ పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి దేవిగా ఒంటిమిట్ట వాసవి మాత



ఒంటిమిట్ట.అక్టోబర్ 12(మనంన్యూస్): దసరా ఉత్సవాల్లో భాగంగా ఒంటిమిట్ట మెయిన్ బజార్లో వెలిసిన వాసవి మాత ఆలయంలో రెండవ రోజు సోమవారం ఉదయం అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి శాస్త్రోక్తంగా ఏలేశ్వరం .గురు దీక్షిత్ శర్మ పంచామృత అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలతో అలంకరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ఉభయదారుల ఆధ్వర్యంలో అమ్మవారికి సహస్రనామ అష్టోత్తర కుంకుమార్చన, నివేదన, మంగళహారతి నిర్వహించడం జరిగింది. సాయంకాలం శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకారంలో వాసవికన్యకా పరమేశ్వరి మాత ఆలయానికి వచ్చిన భక్తులకు కనుల విందు చేసింది.ఆర్యవైశ్యులే కాకుండా గ్రామానికి చెందిన ప్రజలు అమ్మవారి ఆలయానికి తరలివచ్చి అర్చకులు అమ్మవారికి నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొని తనివి తీరా తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

# భూ కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న పుల్లంపేట మండల ఆర్ ఐ.వీఆర్వో వీళ్లను వెంటనే సస్పెండ్ చేయాలి

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కె రాధాకృష్ణ డిమాండ్

పుల్లంపేట అక్టోబర్ 12 (మనం న్యూస్)తిరుపతి జిల్లాపుల్లంపేట మండలంపుల్లంపేట మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడింపు కార్యక్రమం జరిగినదిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ గారు. రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జయరామయ్య హాజరు కావడం జరిగినది ఈ సందర్భంగా కామ్రేడ్ కె రాధాకృష్ణ మాట్లాడుతూ రంగంపల్లి గ్రామపంచాయతీలో కరేపాకు రాసపల్లి ఎస్టీ కాలనీవాసులు దాదాపు ఎన్నో తరాల నుండి అక్కడ నివసిస్తూ గ్రామం పక్కనే సర్వేనెంబర్ 585 లో దాదాపు 150 ఎకరాలు ప్రభుత్వ బంజర భూమి నీ భూమిలేని నిరుపేద వారు దాదాపు 30 సంవత్సరాల నుండి ఇంటికి పోయిన 26 కుటుంబాలు వారు సదరు భూమిని కంపచెట్లు కొట్టి చదును చేసుకుని వర్షా దారి పంటలు పండించుకుంటూ జీవనం గడుపుతున్న సందర్భంలో ఇప్పుడు కొంతమంది రాజకీయ నాయకులు అండదండలతో అగ్రవర్ణాల వారు గిరిజన బిడ్డల భూములు మీదికి వచ్చి కబ్జా చేసి రాత్రి పూట జెసిబి మిషన్లు పెట్టి చదును చేస్తుండగా గిరిజన బిడ్డల పొయ్యి అడ్డుకోగా వారిని బెదిరిస్తూ బై ప్రాంతాలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కబ్జాదారులకు పుల్లంపేట మండల ఆర్ఐ అండగా నిలబడి గిరిజన బిడ్డలకు అన్యాయం చేస్తున్నాడని అన్నారు. ఆర్ ఐ ఒక గవర్నమెంట్ ఆఫీసర్గా గా ఉండి కూడా పేద ప్రజలకు న్యాయంచేయవలసినటువంటి ఒక ఆఫీసర్ భూకబ్జాదారులకు అండగా నిలబడి గిరిజన బిడ్డలు ఇచ్చిన అర్జీలను



కుప్పతొట్ల వేసి పేదవారి కడుపులు కొట్టి భూకబ్జాదాలకు భూములు అప్పజెప్పడం అనేది ఎంత దుర్మార్గమని అన్నారు ఇటువంటి ఆర్ఐ గారిని వెంటనే జిల్లా కలెక్టర్ గారు సస్పెండ్ చేసి గిరిజన బిడ్డలకు న్యాయం చేయవలసిందిగా కోరుచున్నాం. మండల తాసిల్దార్ స్పందించి వెంటనే కరేపాకు రాజు పల్లి గిరిజన బిడ్డలు అనుభవం లో ఉన్నటువంటి భూములను వెంటనే రెవెన్యూ స్వాధీనం చేసుకొని సదరు భూముల్లో హెచ్చరిక బోర్డు పెట్టి కబ్జా చేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుని సదరు భూమిని జరగబోయే ఎనిమిదో విడత భూ పంపిణీ కార్యక్రమంలో కరేపాకు రాసపల్లి ఎస్టీ కాలనీ వాసులకు పంచి పెడతామని హామీ ఇవ్వడం జరిగినది. వారం రోజులు లోపల సదరు భూమిని రెవెన్యూ స్వాధీనం చేసుకోకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్షలు చేపడతామని రెవెన్యూఅధికారులకు హెచ్చరిక చేయడం జరిగినది అన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు దార్ల రాజశేఖర్. పార్టీ నియోజకవర్గ కౌన్సిల్ సభ్యులు తిప్పన ప్రసాద్.డి హెచ్ పి ఎస్ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి కటారి గోపాల్. తలారి కన్నయ్య. వెంకటరెడ్డి. మొరుముట్ల శంకరయ్య. ఎం వెంకటరమణ. చిన్న. కరేపాకు రాజు పల్లి ఎస్టీ గ్రామస్తులు. లక్ష్మయ్య తదితరు గ్రామ ప్రజలు నరసమ్మ కళావతి. బంగారమ్మ. ఎల్లమ్మ. లక్ష్మీదేవి. తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి లక్ష్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**చిట్వేలీ మండల అభివృద్ధికి పెద్దపీట పల్లె పండుగలో భాగంగా రోడ్డు పనులకు భూమి పూజ చేసిన కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి**





చిట్వేలి అక్టోబర్ 12 మనం న్యూస్: చిట్వేలి మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీల పరిధిలోనీ పలు గ్రామాలలో, అలాగే చిట్వేలి పట్టణంలో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి చిట్వేలి మండల టిడిపి, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం చిట్వేలి పట్టణంలోని పలు విధుల్లో రూ.25 లక్షలతో, అలాగే సి.కందులవారిపల్లి పంచాయతీ పరిధిలోని మిట్టపల్లి, తుమ్మచెట్లపల్లి, రంపవారిపల్లి ఎస్సీకాలనీ, తుమ్మచట్లపల్లి ఎస్టి కాలనీ గ్రామాలలో రూ.80.లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు నూతన రహదారులు నిర్మించనున్నారు. అలాగే మండల పరిధిలోని తిమ్మాయగారిపల్లి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మెయిన్ రోడ్డు నుంచి అంతఃపురం శ్రీ గంగమ్మ తల్లి ఆలయం వరకు రూ. 15 లక్షల వ్యయంతో నూతన రహదారికి భూమి పూజ చేసి ప్రారంభించారు. తదుపరి టిడిపి ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే వీధుల్లో రహదారుల పరిస్థితిని మెరుగుపరచడం, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడం, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి అనేది కేవలం ప్రధాన రహదారులకే పరిమితం కాకుండా ప్రతి కాలనీకి, ప్రతి వీధికి చేరాలన్నదే తమ సంకల్పమని రూపానంద రెడ్డి స్పష్టం చేశారు. అలాగే చిట్వేలీ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరించి మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త విశ్వేశ్వర నాయుడు, చిట్వేలీ మండల అధ్యక్షులు కాకర్ల నాగార్జున, మండలం టిడిపి నాయకులు గుత్తి నరసింహ, టిడిపి సీనియర్ నాయకులు బాలు రామాంజనేయులు, లారీ సుబ్బరాయుడు, మాజీ ఎంపిటిసి కట్టా లోకేష్, జనసేన మండల నాయకులు ఆనాల సునీల్ కుమార్, కట్టా గిరిబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పలువురు కూటమినేతలు అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలిగా సిద్ధవటం శ్రీలక్ష్మి ఎన్నిక

**పోరాటాలే ఊపిరిగా.. అంగన్వాడీ కార్యకర్తల హక్కుల సాధనే లక్ష్యంగా ముందుకు**

**శ్రీలక్ష్మి ఎన్నికపై పుల్లంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గ అంగన్వాడీ సభ్యుల హర్షం**



పుల్లంపేట, అక్టోబర్ 12 ( మనం న్యూస్)తిరుపతి జిల్లాలో నిర్వహించిన అంగన్వాడీ మహాసభలో జిల్లా అధ్యక్షురాలిగా సిద్ధవటం శ్రీలక్ష్మి ఎన్నికయ్యారు. ఆమె ఎన్నిక పట్ల రైల్వేకోడూరు నియోజకవర్గంతో పాటు పుల్లంపేట మండలానికి చెందిన అంగన్వాడీ యూనియన్ సభ్యులు, కార్యకర్తలు, వర్కర్లు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అంగన్వాడీ ఉద్యోగుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేసే నాయకురాలిగా శ్రీలక్ష్మికి గుర్తింపు ఉందని తోటి సభ్యులు కొనియాడారు.

**అంగన్వాడీ కార్యకర్తల హక్కుల కోసం పోరాటం**

మహిళలు, చిన్నారుల సంక్షేమంలో అంగన్వాడీ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోంది. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం, చిన్నారులకు ప్రాథమిక విద్యతో పాటు పోషకాహార సేవలు అందించడం, పిల్లల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించడం వంటి బాధ్యతలను అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో వీరి సేవలు ఎంతో కీలకమైనవి.అయితే ఇన్ని బాధ్యతలు నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు వేతనాలు, ఉద్యోగ భద్రత, పని ఒత్తిడి తగ్గింపు, పదవీ విరమణ ప్రయోజనాలు, ఇతర సంక్షేమ సదుపాయాల వంటి అంశాలపై తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్లు సంఘటితంగా పనిచేయడం, వారి గొంతుకను ప్రభుత్వానికి వినిపించడం ఎంతో అవసరం.

పోరాట పటిమకు ప్రతిరూపం శ్రీలక్ష్మిఅంగన్వాడీ యూనియన్ చేపట్టే పోరాటాల్లో ముందుండి సభ్యులను నడిపించడంలో సిద్ధవటం శ్రీలక్ష్మి కీలకపాత్ర పోషించారని ఆమె అభిమానులు, తోటి సభ్యులు పేర్కొన్నారు. కార్యకర్తల సమస్యలపై స్పందిస్తూ, వారి హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగడంలో ఆమె చూపిన చొరవ ప్రశంసనీయమని తెలిపారు.

“పోరాటం అంటే శ్రీలక్ష్మి గుర్తుకు వచ్చే విధంగా ఆమె అంగన్వాడీ యూనియన్ సభ్యులకు అండగా నిలుస్తూ ముందుకు సాగారు. సమస్య ఏదైనా సభ్యుల పక్షాన నిలబడి పోరాడే నాయకత్వ లక్షణాలు ఆమెకు ఉన్నాయి. అలాంటి మహిళా నాయకురాలు మన పుల్లంపేట ప్రాంతానికి చెందినవారు కావడం మనందరికీ గర్వకారణం” అని పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు. మరింత బలోపేతం కావాలి యూనియన్జిల్లా అధ్యక్షురాలిగా శ్రీలక్ష్మి ఎన్నిక కావడంతో అంగన్వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి మరింత కృషి జరుగుతుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా కార్యకర్తలు, సహాయకులను సమన్వయం చేసుకుంటూ వారి సమస్యలను గుర్తించడం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, న్యాయమైన డిమాండ్ల సాధనకు ఐక్యంగా ఉద్యమించడం వంటి అంశాల్లో ఆమె నాయకత్వం కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. శ్రీలక్ష్మి నాయకత్వంలో అంగన్వాడీ యూనియన్ మరింత బలోపేతం కావాలని, కార్యకర్తల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి జరగాలని ఆకాంక్షిస్తూ పుల్లంపేట మండల, రైల్వేకోడూరు నియోజకవర్గ అంగన్వాడీ యూనియన్ సభ్యులు, కార్యకర్తలు ఆమెకు మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆగస్త్యేశ్వర స్వామి ఆలయంలో రూమ్, వాటర్ ప్లాంట్, షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు (మనం న్యూస్) (అక్టోబర్ 12) : పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఆగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో అభివృద్ధి పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు స్థానిక శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి మరియు మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. దాతల ఉదారతతో ఆలయంలో భక్తుల సౌకర్యార్థం పలు నిర్మాణాలను చేపట్టారు.. గౌరి సిల్క్స్, శ్రీకామాక్షి సిల్క్స్ డాక్టర్ సుబ్రమణ్యం, శివప్రసాద్, మరియు సతీష్ బాబుల ఆర్థిక సహకారంతో రూ. 4.50 లక్షల వ్యయంతో ప్రత్యేకంగా నిర్మించిన రూమును మరియు శుద్ధ జల ప్లాంట్ (వాటర్ ప్లాంట్)ను ప్రారంభించారు. దాత చక్రపాణి ఉదారంగా అందించిన సుమారు రూ.6లక్షల ఆర్థిక సాయంతో ఆలయ ప్రాంగణంలో నిర్మించిన షెడ్డును ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతల సేవలను ఎమ్మెల్యే మరియు ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా కొనియాడారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పలువురు నాయకులు, కార్యకర్తలు, ఆలయ పాలక మండలి సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







# ఓబులవారిపల్లె మండలంలో రెపరెపలాడిన కమల పతాకం

# వైభవంగా మన ఊరు మన జెండా



ఓబులవారిపల్లి, అక్టోబర్ 12 ,మనం న్యూస్

భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మన ఊరు – మన జెండా' కార్యక్రమంతో తిరుపతి జిల్లా, రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం కమల వర్ణశోభితమైంది. పక్కా ప్రణాళికతో సోమవారం ఉదయం నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద నాయకులు, శ్రేణుల సమక్షంలో అల్పాహార విందుతో ఈ కార్యాచరణ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, బిజే వైఎం జిల్లా అధ్యక్షులు బండారు పార్థసారథి అక్కడి నుంచి ఉత్సాహపూరిత వాతావరణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామబాట పట్టారు.

**వరుస జెండా ఆవిష్కరణలు – పర్యావరణ పరిరక్షణ**

ఉదయం 9:30 గంటలకు గద్దలరేవుపల్లి గ్రామానికి చేరుకున్న నాయకులు, అక్కడ పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం బి.పి.రాచపల్లి, కాకర్లవారిపల్లి, లింగిరెడ్డిపల్లి గ్రామాల్లో వరుసగా పార్టీ జెండాలను ఎగురవేశారు. మధ్యాహ్నా సమయానికి గొబ్బూరు వారి పల్లి చేరుకున్న పార్టీ శ్రేణులు, పర్యావరణ పరిరక్షణను

**జెండా ఆవిష్కరణలతో పాటు తాగునీటి తిప్పలు తీసిన బిజెపి నేతలు**

ఆకాంక్షిస్తూ గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటారు.

**తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం**

కార్యక్రమంలో భాగంగా కాలనీ గ్రామంలో తీవ్రంగా వేధిస్తున్న తాగునీటి ఎద్దడిని స్థానిక నేత శంకరయ్య, బిజెపి మండల అధ్యక్షులు ముక్కా రూపేష్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన రూపేష్ రెడ్డి, సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే బోరు బావి తవ్వించారు. సకాలంలో విద్యుత్ యంత్రాలను బిగించి, స్వచ్ఛమైన తాగునీటి సరఫరాను పునరుద్ధరించడంతో కాలనీ గ్రామ ప్రజలు తీవ్ర హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

అనంతరం విచ్చేసిన బిజెపి కుటుంబ సభ్యులకు మధ్యాహ్నం బిజెపి సీనియర్ నాయకులు అక్కమ్మ గారి శంకరయ్య ఏర్పాటుచేసిన భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం నుంచి చిన్నంపల్లి, నూకనపల్లి, చెన్నరాజుపోడు గ్రామాల్లో సాయంత్రం వరకు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగాయి.

**నూతనోత్తేజం నింపిన అగ్రనేతలు**

ఈ సుదీర్ఘ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయి అగ్రనేతలు హాజరై శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపారు. జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం చెంగలరాజు, యువమోర్చా జిల్లా పర్యవేక్షకులు బండారు పార్థసారధి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.డి.బాలాజీ, మండల పర్యవేక్షకులు అజయ్ కుమార్ తమ సమక్షంతో శ్రేణులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి పల్లెకూ పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్తూ, క్షేత్రస్థాయిలో శ్రేణులను సమాయత్తం చేయడమే ఈ 'మన ఊరు – మన జెండా' కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని స్పష్టం చేశారు. ఓబుళవారిపల్లి మండల అధ్యక్షులు ముక్కా రూపేష్ రెడ్డి నాయకత్వంలో రూపుదిద్దుకున్న ఈ బృహత్ కార్యక్రమానికి నియోజకవర్గ బిజెపి మండలాధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. అంతేకాకుండా మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన బిజెపి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మరియు బిజెపి పార్టీ నాయకులకు సాదర స్వాగతం పలికి సంఘీభావం తెలిపిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని ముక్కా రూపేష్‌రెడ్డి తెలియజేశారు.



# నలభై దాటకుండా యవ్వనంగా ఉండాలనుకుంటున్నారా

## ఈ ఆహారాలన్నీ మీ డైట్‌లో ఉండనివ్వండి

నేటి శ్రామిక మహిళలు కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయడమే కాకుండా, ప్రపంచంలోని అన్ని ఇతర బాధ్యతలను కూడా నిర్వహిస్తారు. పిల్లల తల్లి అయితే, పిల్లలు, కుటుంబ సభ్యుల బాధ్యత ఉంటుంది. ఉదయం నుండి రాత్రి వరకు, మీరు ఎల్లప్పుడూ బిజీ షెడ్యూల్‌లో పని చేయాలి. మీరు చాలా విషయాలలో మీ శరీరాన్ని జాగ్రత్తగా చూసుకుంటున్నారా?

భారతీయ మహిళలు నలభై ఏళ్ళ తర్వాత వృద్ధాప్యం ప్రారంభిస్తారని అనేక అధ్యయనాలు చెబుతు న్నాయి. దీనికి కారణం వారి సొంత శరీరం పట్ల నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదు. మీరు వెయ్యి కారణాలలో కూడా మీ శరీరాన్ని సరైన జాగ్రత్తలు తీసుకోగలిగితే, మీ యవ్వనాన్ని నలభై లేదా అరవైలలో కూడా నిలుపుకోవడం సులభం. ఒక నిర్దిష్ట ఆహారం పాటించడం చర్మం మరియు శరీర యవ్వనాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. శరీరం లోపల నుండి వృద్ధాప్యంతో పోరాడే కొన్ని ఆహారాలను ఈ క్రింది లిస్ట్‌లో చూడండి.

### బ్లూబెర్రీస్...

ప్రతి రోజు మీరు పని కోసం ఎండలో బయటకు వెళ్ళాలి. ఈ సూర్యుడు మరియు కాలుష్యం చర్మంపై ట్యాన్ నల్ల మచ్చలను వదిలేయ డమే కాకుండా, చర్మ కణాల ను దెబ్బతీస్తుంది. ఇదికా కుండా, పని ఒత్తిడి కూడా ఉంటుంది. ఫ్రీ రాడికల్స్ నిరంతరం శరీరంలో పని ఒత్తిడి నుండి ఉత్పత్తి అవుతు న్నాయి. ఇది చర్మంపై ముడతలు నుండి వృద్ధాప్యం యొక్క అన్ని ఇతర నమూనాలను చేస్తుంది.



బ్లూబెర్రీస్ శరీరం నుండి ఆక్సీకరణ ఒత్తిడిని తొలగించే యాంటీ ఆక్సిడెంట్లను అత్యధికంగా కలిగి ఉంటుంది. ఎండ మరియు ఒత్తిడి కారణంగా దెబ్బతిన్న కణాలను నయం చేస్తుంది. బ్లూబెర్రీస్‌లో అవసరమైన విట మిన్ సి కూడా ఉంటుంది. విటమిన్ సి చర్మం ముడతలను దూరంగా ఉంచుతుంది.



### దానిమ్మ...

శరీరంలో ఉత్పత్తి అయ్యే ఫ్రీ రాడికల్స్ సరిగ్గా ఏమిటి? చర్మంలో కొల్లాజెన్ అనే పదార్థం ఉందని, ఇది చర్మాన్ని గట్టిగా ఉంచుతుందని నిపుణులు అంటు న్నారు. అందుకే చర్మం యవ్వనంగా అందంగా కనిపిస్తుంది. ఫ్రీ రాడికల్స్ చర్మంలోని ఈ కొల్లాజెన్‌ను నాశనం చేస్తాయి. ఫలితంగా, చర్మంపై ముడతలు, చక్కటి గీతలు మొదలైనవి కనిపిస్తాయి. అందువల్ల దానిమ్మ శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. దానిమ్మ రసం శరీరంలోని ఫ్రీ రాడికల్స్ ను నాశనం చేస్తుంది. ఇది మాత్రమే కాదు, కొల్లాజెన్ క్షయం నుండి కూడా రక్షిస్తుంది.

### పుట్టగొడుగులు....

చర్మం, నలభై ఏళ్లు, నడుము నొప్పి, ఎముక కీళ్ల నొప్పులు మాత్రమే శరీరంలో మునిగిపో తాయి. కానీ కుటుంబ బాధ్యతను నివారించలేము. పని ఒత్తిడిలో శారీరక ఒత్తిడి కారణంగా శరీరం మరింత విచ్ఛిన్నమవుతుంది. వెన్నెముక లో నొప్పి మొదలవుతుంది, మోకాళ్ళలో నీరు పేరుకుపో తుంది. నలభైలలో ఈ వ్యాధులు ఎందుకు సంభవిస్తు న్నాయి? భారతీయ మహిళల్లో ఎముక బలహీనతకు కాల్షియం లోపం ప్రధాన కారణమని వైద్యులు అంటున్నారు. మరియు ఈ వ్యాధుల ప్రారంభం ఎముకల బలహీనత కారణంగా ఉంటుంది. పుట్టగొడుగులలో విటమిన్ డి పుష్క లంగా ఉంటుంది. విటమిన్ డి లేకుండా, ఎముకలు కాల్షి యం గ్రహించలేవు. కాబట్టి శరీరంలో విటమిన్ డి మొత్తాన్ని సాధారణంగా ఉంచడానికి, మీరు పుట్టగొడుగులను తినాలి.



### నట్స్...

కాల్షియం మాత్రమే కాదు, ప్రోటీన్, ఫైబర్ మరియు సూక్ష్మపోషకాలు వంటి ముఖ్యమైన పోషకాలు కూడా నలభైలలో కనిపిస్తాయి. అదే సమయంలో, శరీరంలో కొలె స్ట్రాల్ పరిమాణం పెరుగు తుంది, ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తెస్తుంది. గింజల్లోని వాల్‌నట్ మరియు బాదం కొలెస్ట్రాల్‌ను తగ్గించడా నికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. అదే సమయంలో, ఈ గింజలు శరీరంలో లోపం ఉన్న ప్రోటీన్, ఫైబర్ మరియు ఇతర పదార్థాలను కూడా అందిస్తాయి.



### అనాస పండు...

చర్మంలోని కొల్లాజెన్ అనేక అమైనో ఆమ్లాలతో తయారవుతుంది. నిపుణులు నలభై తరువాత, శరీరంలో ఈ అమైనో ఆమ్లం స్థాయి తగ్గడం ప్రారంభమవు తుంది. ఫలితంగా తగినంత కొల్లాజెన్ ఉత్పత్తి చేయ బడదు. పైనాపిల్‌లో మాంగనీస్ లాంటి లోహాలు ఉన్నాయి, ఇవి ఈ అమైనో ఆమ్లాలను తయారు చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. అందువల్ల, పైనాపిల్ వంటి పండ్లు చర్మం యొక్క యవ్వనాన్ని నిలుపుకోవటానికి ఆహారం నుండి బయటపడకూడదు.

